## యధావిధిగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

- కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి



**కాకినాడ.పెన్ పవర్ జులై 28 :**
జిల్లా స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ లో గ్రీవెన్స్ హాలు నందు ఈ నెల 29 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 1:00 వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు.
అదేవిధంగా రెవెన్యూ డివిజన్ , మండల స్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల

-4 లో


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం: కలెక్టర్

### స్వయంగా పర్యటించి లంక గ్రామాల ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్



**పోడూరు, పెన్ పవర్, జూలై -28:**
గోదావరి వరద ముంపునకు గురైన బాధితులను ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి హామీ ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం లోని లంక గ్రామాలను ఆదివారం కలెక్టర్ పర్యటించారు.గోదావరి వరద ఉధృతి అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో లంకవాసుల యోగక్షేమలను తెలుసుకున్నారు. కోడేరు రేవు నుండి పడవపై అయోధ్య లంక మర్రిమూల గ్రామాలు చేరుకున్నారు. లంక గ్రామాల్లో వరద నీరు చేరడంతో కొంత దూరం ద్విచక్ర వాహనం, కొంత దూరం ట్రాక్టర్ పై

-4 లో

## సహకార సంఘాలు, రూరల్ బ్యాంకులను జగన్ నిర్వీర్యం చేశారు: మంత్రి నిమ్మల

- సొసైటీలను బలోపేతం చేసి రైతులకు అండగా ఉంటాం



**పోడూరు,. పెన్ పవర్, జులై -28:**సహకార సంఘాలు రూరల్ బ్యాంకులను వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లు మార్కెటు యార్డులో జిల్లా సహకార సంఘాలు, రూరల్ బ్యాంకు ఉద్యోగ యూనియన్ మహాజన సభ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సహకార సంఘాలు, రూరల్ బ్యాంకులు అంటే నాకు చాలా గౌరవమని, నేను కోపరేటివ్ సహకార సంఘం అధ్యక్షులుగా పనిచేశానన్నారు. అన్నదాతలకు సహకారం చేసేది సహకార సంఘాలని, మంచి సహకారాలు అందిస్తే రైతులు చిరునవ్వులతో పంటలు పండించి మనకు అందిస్తారన్నారు. అటువంటి సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులు మంచి పే స్కేల్స్, ఉద్యోగ భద్రత కల్పిస్తేనే రైతులకు మంచి సేవలు అందుతాయి అన్నారు. ఉద్యోగులు చాలీచాలని జీతాలతో, ఉద్యోగ భద్రత లేక రైతులకు మంచి సేవలు అందించలేమని, వ్యవసాయ రంగానికి పెద్దలోటు అన్నారు. ఉద్యోగులకు డిసిసిబి, అప్కాబ్ లు నుండి జీతాలు చెల్లించాలని గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆదేశాలు జారీ చేశానన్నారు. దురదృష్టవశాత్తు జగన్ ఐదేళ్ల పాలనలో ఆదేశాలను తుంగలో తొక్కారన్నారు. దశలవారీగా సహకార సంఘాలు, రూరల్ బ్యాంకులకు పూర్వ వైభవం తీసుకొచ్చి, రైతులకు మంచి సేవలు అందిస్తామన్నారు. అలాగే పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, జీతాలు పెంపుదల తదితర సౌకర్యాలను తప్పక పరిష్కరిస్తామని, రైతులకు సేవ చేయుటలో లోటు చేయవద్దన్నారు.ఉద్యోగులు మెమోరాండంను మంత్రికి అందజేశారు.
సహకార సంఘాలు, రూరల్ బ్యాంకుల ఉద్యోగ నాయకులు, ఉద్యోగులు కలసి మంత్రి నిమ్మల రామానాయుడుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘాలు, రూరల్ బ్యాంకు ఉద్యోగ నాయకులు, ఉద్యోగులు, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నాటు పడవల మీద వరద బాధితుల వద్దకు జిల్లా కలెక్టర్

**చింతూరు, పెన్ పవర్, జులై 28:**వరద బాధితులకు ఎక్కడికక్కడ వరద సహాయక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ బిఎయస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. చింతూరు, కూనవరం మండలాల్లోని వరద బాధితులకు వరద సహాయక కార్యక్రమాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి స్వయంగా మండలంలోని గొల్ల గుప్ప, వీరపురం, కూనవరం మండలంలోని భద్రాయ గూడెం, తాళ్లగూడెం గ్రామాలలో కి నాటు పడవ పై ప్రయాణించి వరద బాధితుల యోగక్షేమాలు తెలుసుకున్నారు.
కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ. వరద ప్రాంతాలలోని వరద బాధితులకు ఎక్కడికక్కడ బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు, టార్పాల్స్, టార్చ్ లైట్లు తదితర సరుకులు వరద బాధితులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఏటపాక మండలాల్లోని వరద బాధితులకు వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు ఎక్కడికక్కడ అధికారులు నియమించడం జరిగిందని అదేవిధంగా ఎక్కడికక్కడ పడవలు, ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రెండు మండలాల గ్రామాలలోని ఈరోజు వరద బాధితులతో వరద సహాయక కార్యక్రమాలు అందరికీ అందినది లేనిది అదేవిధంగా వారి సమస్యలు ఆయన అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులు ఈ వరదలకు నిర్మించుకున్న తాత్కాలిక గృహాల వద్దకు వెళ్లి ఎలా ఉంటున్నది, వారి ఆరోగ్య పరిస్థితులను ఆయన ఆరా తీశారు. వరద బాధితుల గ్రామాలలో ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా వరద బాధితులకు

-4 లో





## ఘాట్ రోడ్లలో వాహనాలు నిషేధం

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

గంగవరం/ పాడేరు,పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై 28: అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు ఐదు ఘాట్ రోడ్లలో శనివారం నుండి భారీ వాహనాలు,బస్సులు, ప్రైవేటు జీపులు రవాణాను సాయంత్రం 07.00 నుండి మరుసటి రోజు ఉదయం 06.00 గంటల వరకు నిషేదిస్తూ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ నిషేద ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ కొండ చరియలు, చెట్లు పడే అవకాశం ఉన్నందున మరికొన్ని రోజులపాటు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వద్దాది - పాడేరు ఘాట్ రోడ్, పాడేరు - చింతపల్లి కొక్కరాపల్లి ఘాట్ రోడ్, డౌనూరు - లంబసింగి ఘాట్ రోడ్, రంపచోడవరం - చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్, ఎస్.కోట - అరకు అనంతగిరి రోడ్ మొదలగు ఐదు ఘాట్ రోడ్లలో ఈ నిషేదం కొనసాగుతుందని,ఉత్తర్వులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఇంటర్ తో ఉద్యోగ అవకాశాలు: కలెక్టర్



**పశ్చిమ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, జులై 28:**ఇంటర్ తో ఉద్యోగ అవకాశాన్ని జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. ఇంటర్మీడియెట్ పూర్తి కాగానే విద్యార్థులు ఉద్యోగులుగా సాఫ్ట్వేర్ కంపెనిలో కొలువు చేస్తూ ఉన్నత చదువులు చదువుకునే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 75 శాతం మార్కులతో ఇంటర్ పూర్తి చేసిన మ్యాథ్స్ మినహా మిగతా గ్రూపులకు ఇంటర్మీడియట్ బోర్డ్, హెచ్ సి ఎల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగావకాశాలు లభించ నున్నట్లు తెలిపారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో బైపిసి, సీఈసీ, హెచ్ఈసి, వృత్తి విద్యా కోర్సులు చదివిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులన్నారు. ఈ ఉద్యోగాల కోసం జిల్లాలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన సుమారు 300 మంది విద్యార్థులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీరికి ఇంటర్మీడియట్ బోర్డు, హెచ్.సి.ఎల్. సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటో తేదీ ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను తాడేపల్లిగూడెం వాసవి జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికలో భాగంగా తొలుత క్యాట్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, ఇంగ్లీష్ వర్సంట్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. వీటిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఏడాది శిక్షణ ఇస్తారని చెప్పారు . శిక్షణ కాలంలో నాలుగో నెల నుంచి నెలకు 10 వేల రూపాయలు చొప్పున పారితోషికం ఇస్తారని చెప్పారు. ఏడాది పాటు శిక్షణ పూర్తి కాగానే హెచ్ సి ఎల్ టెక్నో కంపెనీలోకి ఉద్యోగిగా తీసుకుని, ఏడాదికి 1.7 లక్ష రూపాయలు జీతం ఇస్తారని చెప్పారు. వీరు డిపిఓ అసోసియేట్ రోల్ విభాగంలో కూడా ఉద్యోగావకాశాలు పొందవచ్చని తెలిపారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. దీనిలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు కింద విద్యార్థులకు హెచ్.సి.ఎల్. కంపెనీ ఏటా రూ.15 వేలు అందజేయటం జరుగుతుంద న్నారు. వివరాలకు 9642973350 నెంబర్ ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు పర్యటన



-నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం
-ప్రజలసమస్యలపై మాట్లాడిన హోం మంత్రి అనిత

**కాజులూరు,పెన్‌పవర్,జూలై28:**రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండల పరిధిలోని కోటిపల్లి పరిసర ప్రాంతాల్లో వరద కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఆదివారం వరద ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక మత్స్య శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ,కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జేసీ టి.నిషాంతి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కోటిపల్లి గోదావరి ఉధృతిని, నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతీ కుటుంబాన్ని, రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.ముంపు ప్రాంతాల్లో సమస్యలపై ప్రజలతో మంత్రులు చర్చించారు.మేము పర్యటించిన ప్రాంతాల్లో వ్యవసాయపొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని మంత్రి అనిత పేర్కొన్నారు. పంటనష్టం జరిగిందని , అయితే రాష్ట్ర ప్రభుత్వం డామేజ్ నష్టం ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం సమయంలో కూడా ఇలాగే వరదలు వచ్చాయి,కానీ ఇక్కడకు వచ్చి ఆ ప్రజలనుపలకరించే మంత్రులుకాని, రాజకీయనాయకులు కాని కనిపించలేదని మంత్రి అనిత వ్యాఖ్యానించారు.

-4 లో

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన: ఎమ్మెల్యే పితాని



**పెనుమంట్ర, పెన్ పవర్, జూలై 28:** ఆచంటలోని మానేవారిపాలెం నుండి వంకతాళ్ళ చెరువు వరకు కోటి ఎనిమిది లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఆదివారం ఉదయం ఆచంటలో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మన్నే వారి పాలెం నుండి వంకతాల చెరువు వరకు 1.5 కిలోమీటర్ సిమెంట్ రోడ్డు నిర్మాణం నోచుకోలేదని దీంతో ఎన్నికల అనంతరం మొదటి శంకుస్థాపన వంకతాళ్ళ చెరువులో చేయడం జరిగిందని అన్నారు. వరద ఉధృతికి ఆచంట లంక గ్రామాలు ముంపుకు గురయ్యాయని అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడామని వచ్చే ఏడాది లంక గ్రామాల వారధి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని ప్రధాన రహదారులు నిర్మాణానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, ఎర్రగొప్పుల నాగరాజు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షులు కేతా మీరయ్య, తెలుగు యువత నాయకులు కేతామురళి, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడిబి రోడ్డుపై బోల్తాపడిన లారీ

- డ్రైవర్,క్లీనర్ కు గాయాలు





**రంగంపేట,పెన్ పవర్, జూలై 28:** ఏడిబి రోడ్డుపై పేపర్ లోడుతో వెళుతున్న లారీ బోల్తా పడింది. ఆదివారం కాకినాడ పోర్టు నుండి లారీ పేపర్ రోలు లోడ్ చేసుకుని మహారాష్ట్ర వెళుతుంది.మండలంలోని ఎస్టి రాజాపురం నుండి రామస్వామి పేట వరకు పూర్తిగా ధ్వంసమైన ఏడిబి రోడ్డుపై ప్రయాణిస్తుండగా భారీ గోతులు వద్ద అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది.స్థానికులు, ప్రయాణికులు చొరవతో లారీ అద్దాలను పగలగొట్టి లారీ డ్రైవర్,క్లీనర్ను బయటికి తీశారు.డ్రైవర్, క్లీనర్ సులభ గాయాలతో బయటపడ్డారు.ఏది ఏమైనా ఇటీవల కురుస్తున్న వర్షాలకు చిన్న చిన్న గోతులు కూడా పెద్ద గోతులుగా ఏర్పడి ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గోతులు మరమ్మతులు చేస్తే తప్ప ప్రమాదాలు ఆగవని స్థానిక ప్రజలు అంటున్నారు.

## మాల ఐక్యవేదిక పోలవరం ఇంచార్జిగా సిరిసెట్టి రాఘవులు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూలై 28 :** జీలుగుమిల్లి మండలానికి చెందిన సిరి శెట్టి రాఘవులును మాల ఐక్యవేదిక పోలవరం నియోజకవర్గ కన్వీనర్ గా జాతీయ అధ్యక్షులు దళపతి తీర్రే రవి దేవ నియమించినట్లు ఆయన ఆదివారం తెలిపారు.. నియోజకవర్గంలోని మాల వర్గానికి సంబంధించి పేదలు కానీ ఇతర వారు కానీ నెలకొన్న ఇబ్బందులను ఉన్నత అధికారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా అధిష్టాన పెద్దల ఆదేశాలతో చేస్తానని రాఘవులు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నుంచి ఆయనను ఇన్చార్జిగా నియమించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

## నాటు పడవల మీద వరద బాధితుల వద్దకు జిల్లా కలెక్టర్



- 3 పేజి తరువాయి

అంటువ్యాధులు ప్రబలకుండా ఎక్కడికి అక్కడ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితులకు ఏమైనా సమస్యలు ఉన్నాయెడల కంట్రోల్ రూమ్ లో తెలియపరచాలని ఆయన తెలిపారు. ఎక్కడికి అక్కడ వరద సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన వాటిని ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట కూనవరం వరదల ప్రత్యేక అధికారి సూరజ్ గానోరే, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, తాసిల్దార్ నజీముల్లా, ఎంపీడీవో ఎ లక్ష్మీ రెడ్డి, చట్టి పంచాయతీ సెక్రెటరీ నరెడ్ల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు పర్యటన





- 3 పేజి తరువాయి

వేటిగట్టు పర్మినెంటుగా నిర్మాణ పనులు ఏర్పాటుకు ఇరిగేష్ అధికారులు రూ. 57 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపినట్లు మంత్రి వివరించారు. ఇక పై ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేసి,సీఎం చంద్రబాబు దృష్టికీ తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.అలాగే పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి సహాయక చర్యలు అందించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి ,రాజకీయనాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో గోవులకు విశిష్ట స్థానం ఉంది.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 28:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో గోవులకు విశిష్టత స్థానం ఉందని సమరసత ఫౌండేషన్ గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ తోట జగన్నాథం అన్నారు. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ఆదివారం శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాంగణంలో గో రక్షణ పై కాకినాడ జిల్లా సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగన్నాథం మాట్లాడుతూ మాత తర్వాత మాత గోమాత మాత్రమేనని అటువంటి గోమాతలును సంరక్షించుకోవాలని అన్నారు. తల్లి పాలు అమృతం లాంటివని అటువంటి పాలు ఆవు మాత్రమే ఇస్తుందన్నారు. డబ్బా పాలు విషం లాంటివేనని విదేశీ సంస్కృతి డబ్బా పాలుతో సమానమని , ఆవులును పాలు గురించి సంరక్షించాలని మాంసం గురించి కాదని వివరించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలలో గోవుకు విశిష్ట స్థానం ఉందన్నారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, జిల్లా సహ కన్వీనర్ కంబాల నారాయణరావు,కొప్పన కోటేశ్వరరావు, జిల్లా మహిళా సహ కన్వీనర్ వాసం శెట్టి సూర్యవతి,వివిధ మండల కన్వీనర్లు కూరాకుల రాజా,యడాల రాంబాబు,కరెడ్ల చక్రి ,పతివాడ వెంకటేశ్వర రావు, పడాల రాంబాబు,కట్టా బంగార్రాజు,బుడంక్కాయల పేర్రాజు,ఎ.శ్రీనువాస్,పంపన బోయిన. వరహాలు చత్రపతి శివాజీ, ఝాన్సీ లక్ష్మీబాయి, దేవాలయాల పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వీర్రాజు చౌదరి ఇంట అభిమానుల సందడి



**కాజులూరు,పెన్‌పవర్,జూలై28:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో డాక్టర్ చంద్రు వీర్రాజు చౌదరి ఇంట అభిమానుల సందడి నెలకొంది.ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా తమిళనాడులో ఆయన గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం కాజులూరు మండల జర్నలిస్టులు,ఆయన అభిమానులు డాక్టరేట్ అవార్డు గ్రహీతను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో తాడి వాసురెడ్డి,కాదా గణేష్,దడాల ఏడుకొండలు, చందాల బాబి,బుజ్జిరెడ్డి,అనుసూరి శ్రీను,గంగరాజు,శివ,కిషోర్,వి.గణపతి,బి.రాజు,కూటమి నాయకులు కోమలి వెంకట రమణ,పోతుల గనిరాజు, అంగర కృష్ణ,అత్తిలి వెంకటరమణ, అంగర శ్రీను,దడాల నాగార్జున,తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం: కలెక్టర్



- 3 పేజి తరువాయి

ప్రయాణించి బీసీ కాలనీకు చేరుకొని అంగన్వాడి ఫ్రీ స్కూల్ లో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి, ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్నారా, అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా, పాము, కుక్క, తేలు కాటుకు అవసరమైన అత్యవసర మందులు ఉన్నాయా, వాటిని ఎలా వినియోగించాలో శిక్షణ ఉందా అని ఆరా తీశారు. అలాగే అంగన్వాడీలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందజేస్తున్నారా, గుడ్లను ఇస్తున్నారా అని తెలుసుకుని, స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారు, ఎవరినైనా హాస్పిటల్లో చేర్పించారా అని అడిగి తెలుసుకున్నారు. బీసీ కాలనీ, మర్రి మూల గ్రామాల నివాశితుల ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నారా, ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా, జ్వరాలతో ఎవరైనా ఇబ్బంది పడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వరద ఉధృతి అంతకంతకు పెరుగుతుందని పునరావాస కేంద్రాలకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని, ప్రతి సంవత్సరం వరద సమయంలో పిల్లలు పాఠశాలలకు వెళ్ళకుండా ఇబ్బంది పడుతున్నారని, వరద ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారానికి ఆలోచించి చర్యలు తీసుకోవాలని లంక గ్రామాల ప్రజలు కలెక్టర్ ను కోరారు. పుచ్చలంక నుండి మర్రిమూలకు బ్రిడ్జి ఏర్పాటుతో సమస్య తీరుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాస్థాయిలో పరిష్కరించే వాటికి వెంటనే చర్యలు తీసుకుంటామని, రాష్ట్రస్థాయిలో పరిష్కారం కావాల్సిన వాటికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ముంపు గ్రామాల్లో పర్యటిస్తూ యోగక్షేమాలను ఆరా తీయడంపై గ్రామ ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. వరద ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, నూనె, కందిపప్పు, వస్తువులను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా వెంటనే వాటర్ ప్యాకెట్లను ప్రతి ఇంటికి అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశుగ్రాసానికి కొరత లేకుండా అవసరమైన చర్యలను తీసుకోవడం జరిగిందని, పశు గ్రాసాన్ని కూడా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్, తహసిల్దార్ ఐ.పి శెట్టి, ఎంపీడీవో పి.నరసింహ ప్రసాద్, సచివాలయం సెక్రటరీ సి. హెచ్ పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

- 3 పేజి తరువాయి

పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం అన్ని మండలాల్లో సోమవారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు ఉదయం 9.30 నిమిషాలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## జిల్లాలో 513.2 మీ, మీ వర్షపాతం నమోదు

అత్యధికంగా పాలకొల్లులో 70.4మీ.మీ వర్షపాతం నమోదు



**పోడూరు, పెన్ పవర్, జూలై - 28:** జిల్లాలో గడిచిన 24 గంటల్లో 513.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది, శనివారం ఉదయం 8 గంటల నుండి ఆదివారం ఉదయం 8 గంటల వరకు ఈ వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారి వెల్లడించారు. అత్యధికంగా 70.4 మిల్లీమీటర్ల వర్షపాతం పాలకొల్లు నమోదు కాగా అత్యల్పంగా 8.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. జిల్లాలోని 20 మండలాల్లో సరాసరి 25.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు

## అల్లవరం మండలంలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఆనందరావు.



బాధితులకు నిత్య అవసర సరుకులు పంపిణీ



**అల్లవరం,పెన్ పవర్,జూలై 28:** గత 10 రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాల వరదలు కారణంగా ఇంకా జల దిగ్బంధం లోనే మండలంలోని పలు గ్రామాలను ఆదివారం ఎమ్మెల్యే ఆనంద్ రావు పర్యటించారు.పెరుగుతున్న వరద నీరు ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే ఆనంద్ రావు అధికారులకు పలు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాలు వద్ద ఉదయం టిఫిన్,భోజనాలు మంచినీరు పంపిణీ చేయాలి అని అధికారులు ఆదేశించారు. నీట మునిగిన ప్రతి ఇల్లును మత్స్యకారులు ఏర్పాటుచేసిన బోటులో ప్రత్యేకంగా సందర్శించారు. వరద ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.పెరుగుతున్న వరద ఉధృకత మరింత పెరిగితే ప్రజల ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోమని ఎమ్మెల్యే ఆనంద్ రావు అధికారులకు సూచనలు ఇచ్చారు. ఇప్పటికే ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ బి కృష్ణమోహన్ తహసిల్దార్ సునీల్ కుమార్ గ్రామ సర్పంచ్ రొక్కల విజయలక్ష్మి మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# బదిలీ స్వామిని దర్శించుకున్న

- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిహారి దంపతులు.






**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 28:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈ ఆలయానికి అది వారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిహారి దంపతులు బదిలీ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు అవధాని, రఘు, వేదమంత్రోత్సవాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ కార్యనిర్వహణ అధికారి బి కృష్ణ చైతన్య జస్టిస్ రవినాథ్ తిలహరి దంపతులు దుస్వాలతో సత్కరించి స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.కార్యక్రమం ఆత్రేయపురం తాహశి ల్దార్ వెంకటరామయ్య చౌదరి సి ఐ. ఎం. రామ్ కుమార్ ఆత్రేయపురం ఎస్సై ఎస్ శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జల్లేడ పడుతున్న పోలీసులు



**మారేడుమిల్లి, పెన్ పవర్, జూలై, 28:–** మావోయిస్టు అమర వీరుల వారోత్సవాలను దృష్టిలో పెట్టుకుని ఆంధ్ర – ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంత ల్లో పోలీస్ లు జల్లేడ పడుతున్నారు. ఈ నెల 28 వ తేదీ నుండి ఆగస్టు 3వ తేదీ వరకు మావోయిస్టుల వారోత్సవాలు ఘనంగా జరుపుకునేందుకు ఆ పార్టీ పిలుపు నివ్వడంతో ముందు జాగ్రత్త చర్యలు గా ఆణువణువూ సోదలు, వాహన తనిఖీ లు,కుంబింగ్ నిర్వహణ పోలీసులు చేపడుతున్నారు. రాత్రి వేళల్లో నడిచే బస్సు సర్వీస్ లను ముందు జాగ్రత్త చర్యలు గా నిలుపుదల చేసారు. అనుమానిత వ్యక్తుల కథలికల పై నిఘను తీవ్ర తరం చేసారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బాధితులకు సరుకులు పంపిణీ



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,జులై 28:**
జీలుగుమిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆదివారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు . పెదవాగు ప్రాజెక్టు లోనికి నీరు అధికంగా చేరడంతో ఆనకట్ట తెగిపోయి 12 పంచాయతీల గ్రామాలు నీట మునిగాయి విషయం తెలుసుకున్న జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు మరియు యూత్ సభ్యుల సహకారంతో వేలేరుపాడు మండలం ఊటగుంపు, ఒంటి బండ, అల్లూరి నగర్, గ్రామాల ముంపు బాధిత కుటుంబాలకు సుమారు 20వేల రూపాయల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ మాజీ ప్రెసిడెంట్ తలారి సతీష్, గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, దారా మనోజ్, గడ్డం జనార్ధన్, మానకొండ మాధవ్ ,
వాసాబత్తుల గంగాధర్, బొంతు వెంకటేశ్వరరావు, గుమ్మళ్ళ జగదీష్, ఎర్రమల శ్రీహరి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వం ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగించాలి

- వి.ఉమామహేశ్వరరావు




**కాకినాడ.పెన్ పవర్ జూలై 28 :**రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకం ఆదరాభిమానాలకు తగ్గట్టుగా పరిపాలన ఉండాలని ఆకాంక్షించారు.గత ప్రభుత్వంలా కాకుండా ప్రజాస్వామ్యయుతంగా, ఎటువంటి నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, దాడులు, దౌర్జన్యాలు లేకుండా ప్రజలు, ప్రజా సంఘాలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు, కోర్కెలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి వీలు కల్పించాలని కోరారు. ప్రజానుకూల విధానాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర బడ్జెట్లో కార్పొరేట్లకు మేలు చేసే విధంగా సామాన్యులపై భారాలు మోపే విధంగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రకి అన్యాయం జరిగిందన్నారు.15 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తామన్నారు గాని ఏ విధంగా కేటాయిస్తారు అన్న దాంట్లో స్పష్టత లేదన్నారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసిందని పేర్కొన్నారు.మరి ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులు ఎన్నో విధాలుగా నష్టపోయారు అన్నారు.భవన ఇతర నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు నిధులు దారి మళ్ల కుండా వారికే ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.గతంలో ఉన్న సంక్షేమ పథకాలు చేయాలని కోరారు. జిల్లాలో ఏ.పీ. డిడ్కో అపార్ట్మెంట్స్ గతంలో తెలుగుదేశం హయాంలో నిర్మించారనీ,వాటిని లబ్ధిదారులకు అప్పగించడంలో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణం లబ్ధిదారులకు ప్లాట్లు అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లాలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.అకాల వర్షాల కారణంగా నారుమడులు,ఇతర పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని, విత్తనాలు సబ్సిడీ ధరలకు అందించాలని కోరారు.ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బకాయి విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం. రాజశేఖర్, జి. బేబీ రాణి, కేఎస్ శ్రీనివాస్, డి శేషబాబ్జి, కరణం ప్రసాదరావు ,వివిధ మండలాల శాఖ కార్యదర్శులు జిల్లా ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- ఏ.ఎస్పీ. భాస్కరరావు



**కాకినాడ.పెన్ పవర్ జులై 28 :**ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి భద్రత నియమాలు పాటించాలని ఎస్పీ భాస్కర్ రావు తెలిపారు నైట్ హాక్ రైడింగ్ క్లబ్ ఆధ్వర్యంలో కాకినాడ అచ్చంపేట జంక్షన్ నుండి వైజాగ్ వరకు ట్రాఫిక్ భద్రతా నియమాలు పాటించేందుకు ప్రజల్లో అవగాహన తీసుకురావాలనే ఉద్దేశంతో బైక్ ర్యాలీని రైడింగ్ క్లబ్ అధినేత నిఖిల్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని ఎస్పీ భాస్కరరావు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రినిటీ హాస్పిటల్స్ అధినేత రికి గూటం ట్రినిటీ అంబులెన్స్ ను ర్యాలీ చేస్తున్న వారికి ఎటువంటి ప్రమాదాలు జరిగిన అందుబాటులో ఉంచేందుకు పంపిస్తున్నట్లు తెలిపారు.సుమారు 70 మంది ఈ ర్యాలీ లో పాల్గొంటున్నారని ఇది ప్రజల్లో భద్రతా భావాన్ని,బాధ్యతను పెంపొందించేందుకు చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ ర్యాలీ లో పాల్గొన్న వారికి ఏ ప్రమాదం జరిగిన ట్రినిటీ ఆసుపత్రిలో ఉచిత వైద్యాన్ని అందిస్తానని తెలిపారు. ట్రాఫిక్ సిఐ చైతన్య కృష్ణ మాట్లాడుతూ హెల్మెట్ అనేది పోలీసులు కోసమో ఆర్టీవో అధికారులు చర్యలు చేపడతారని కాకుండా తమ ప్రాణ రక్షణ కొరకు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు వీధిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ విధిగా ధరించాలని తెలిపారు.ప్రమాదాలు అనేవి ఎప్పుడు సంభవిస్తాయో ఎవరికీ తెలియదు గనుక ముందుగానే జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రైడర్ ఆర్గనైజర్ హేమంత్, కోఆర్డినేటర్ ఉదయభరత్, ఎస్సై రత్నం తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ షాపు ప్రారంభించిన జిల్లా విద్యాశాఖాధికారిణి కమల కుమారి






**రావులపాలెం పెన్ పవర్ జూలై 28:** కోనసీమ జిల్లా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం వారిచే నూతనంగా మారిన టెక్స్ట్ బుక్స్ కు అనుగుణంగా ఉపాధ్యాయులలో భోధనా నైపుణ్యాలు, కృత్యాధార నైపుణ్యాలు పెంపొందించుటకు ఆదివారం రావులపాలెం చిర్ల కనికిరెడ్డి ఫంక్షన్ హాలు లో జిల్లా విద్యాశాఖాధికారిణి కమల కుమారి ముఖ్య అతిథిగా హాజరైన వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్ ల వలన పదవ తరగతిలో జిల్లాలో నూరు శాతం ఫలితాలు సాధించడమే కాకుండా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుటకు ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి సబ్జెక్టులో ఇటువంటి వర్క్ షాపు నిర్వహించుటకు ముందు రావాలని కోరారు. వర్క్ షాప్ నిర్వహించేందుకు తన ఫంక్షన్ హాలు ఉచితంగా అందించిన చిర్ల కనికిరెడ్డి అభినందిస్తూ సత్కరించారు. వర్క్ షాప్ రసాయనశాస్త్రం కృత్యాలకు తెనాలి నుండి వచ్చిన శివ నాగేశ్వరరావు , భౌతిక శాస్త్ర కృత్యాలకు కుప్పం నుంచి వచ్చిన అగస్త్య నరేష్ రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు . వీరు లో కాస్ట్ అండ్ నో కాస్ట్ మెటీరియల్స్ తో మోడల్స్, వర్కింగ్ మోడల్స్ తయారు చేసే విధానం వివరించారు.ఈ వర్క్ షాప్ లో జిల్లా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షులు బెహ్రా సత్యనారాయణ మూర్తి ,కార్యదర్శి జిల్లా సైన్సు అధికారి సుబ్రహ్మణ్యం , ట్రెజరర్ నరసింహారావు , మహిళా అధ్యక్షురాలు భవాని , సర్వశిక్షాభియన్ ఏ ఎమ్ ఓ రాంబాబు, ప్రపంచ ప్రఖ్యాత మనస్తత్వ వేత్త శ్యామ్ జాదుగర్ , జిల్లా కు చెందిన సుమారు 200 మంది భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో పడవ బోల్తా....

- సురక్షితంగా ఒడ్డుకు చేరిన ఐదుగురు.
- గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి.
- ఎంపీ హరీష్ బాలయోగి ఆదేశం.




**అమలాపురం టౌన్, పెన్ పవర్ జూలై 28:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఊడిమూడి లంక వద్ద గోదావరి నదీపాయలో జరిగిన పడవ ప్రమాదం పై సమాచారం అందుకున్న అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి జిల్లా వెంటనే జిల్లా ఎస్పీ మరియు కొత్తపేట ఆర్డీవో ను సంప్రదించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గల్లంతైన చదలవాడ విజయ్ కుమార్ (25) కోసం తక్షణమే గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆయన కోరారు. అదేవిధంగా పి.గన్నవరం మండలం గంటి పెదపూడి లంక ఊడిమూడి లంక దగ్గర పడవ బోల్తా పడిందని ఈ ప్రమాదంలో చదలవాడ విజయ్ కుమార్ గల్లంతు కాగా మరో ఐదుగురిని సురక్షితంగా కాపాడిన మత్స్యకారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఊడిమూడి గ్రామం వద్ద లంకలోకి వాటర్ బస్తాలు తరలిస్తున్న పడవ బోల్తా పడినప్పుడు ఆరుగురు ప్రయాణికులు పడవలో ఉన్నారని ,దీనిలో ఐదుగురు ప్రయాణికులు ప్రాణాలతో బయటపడగా చదలవాడ విజయ్ కుమార్ అనే గల్లంతయ్యారని ఆయన తెలిపారు. గల్లంతైన విజయ్ కుమార్ క్షేమం కోసం ప్రార్థిస్తూ ఆయనను త్వరగా కనుగొనేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ హరీష్ బాలయోగి హామీ ఇచ్చారు.

# ప్రకృతి సంరక్షణ వ్యక్తిగత బాధ్యత

- డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు




**కాకినాడ.పెన్ పవర్ జూలై 28 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణాదినోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్
బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.
భవిష్యత్ తరాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ఆరోగ్యకరమైన వాతావరణానికి బాటలు వేస్తూ ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ప్రకృతిలో అంతరించి పోవడానికి సిద్ధంగా ఉన్న జీవరాశులను, వృక్ష సంపదను కాపాడాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ హిత కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని పరిరక్షించి నప్పుడే మానవ మనుగడ సజావుగా ఉంటుందని తెలిపారు.అనంతరం కళాశాల సమీపంలో మొక్కలు నాటారు. విద్యార్థులతో మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వ్యవస్థ

- 9.30.కి డయల్ యువర్ కమిషనర్
- సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచన




**కాకినాడ.పెన్ పవర్ జులై 28 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ భావన తెలిపారు. స్థానిక శారదాదేవి ఆలయం సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు. అలాగే ఉదయం 9:30 నుంచి పదిన్నర వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800 కు సమస్యలు తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# శ్రీహరిని దర్శించుకున్న ::హైకోర్టున్యాయమూర్తిజస్టిస్ రవినాథ్ తిహారి

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 28:** వాడపల్లి ఏడువారాల వెంకన్న దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిహారి దంపతులు, ఆదివారం చందన వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడానికి వచ్చిన జస్టిస్ రవినాథ్ తిహారి దంపతులను ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాల తో ఆశీర్వచనాలు అందించి ఆ చందన వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేస్తారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# అమరవీరుల త్యాగాలు విప్లవ పార్టీలకు స్ఫూర్తి గా నిలవాలి.






● వినోద్ మిశ్రా నగర్ లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 28:** అమరవీరుల త్యాగాలు విప్లవ పార్టీలకు స్ఫూర్తిగా నిలవాలని కార్మిక నాయకురాలు గంటేడి నాగమణి అన్నారు. స్థానిక వినోద్ మిశ్రా నగర్ లో అఖిలభారత అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. తొలుత సిపిఐ ఎంఎల్ మొట్టమొదటి ప్రధాన కార్యదర్శి చారు మజుందార్ చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఐ వినోద్ మిశ్రా పార్టీ కార్యకర్తలు నివాళులర్పించారు. చారు మజుందార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. వినోద్ మిశ్రా కార్మికవాడలో ఈ ఎర్రజెండాలు రెపరెపలాడాయి. చారు ముజుందార్ జోహార్లు అర్పించిన అనంతరం సభలో నాగమణి మాట్లాడుతూ సిపిఐ (ఎం.ఎల్) వినోద్ మిశ్రా నాయకత్వ లో 52వ సమస్మరణ దినోత్సవం కార్యక్రమం జరుపుకుంటున్నమన్నారు. భారతదేశంలోని కమ్యూనిస్ట్ విప్లవకారులు- జూలై 28 వ తేదీని నక్సల్బరీ తిరుగుబాటు నాయకుడు , సిపిఐ( ఎం.ఎల్) మొదటి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చారు మజుందార్ ( సీఎం) 1972లో అమరవీరుడు అయిన రోజును ప్రతి ఏటా అఖిల భారత అమరవీరుల దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. కామ్రేడ్ చారు మజుందార్ ను జూలై 16, 1972న కలకత్తా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన రాజ్యం చే జూలై 28న లాకప్‌లో హత్య చేయబడ్డారు అన్నారు. సాయుధ పారామిలిటరీ బలగాల నిఘాలో కియోరటోలా శ్మశానవాటికలో దహనం చేశారు. నక్సల్బరీ తిరుగుబాటు సమయంలో పాలక వ్యవస్థకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటంలో, అనేక మంది సహచరులు అమరవీరులయ్యారు. వేలాది మంది రాజ్యం యొక్క భీభత్సమైన హింసకు గురయ్యారు. ఈనేపథ్యంలో, నక్సల్బరీ పోరాటంపై రాజ్య భీభత్సం, పోలీసు అణచివేత , ఏ విధమైన విచారణ లేకుండా జైలు శిక్ష విధించడం వంటివి భారత ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనను కొనసాగించిన వారందరిపై అప్పటి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే సాధారణ పద్ధతులుగా మారాయి. ఇది చాలా విచారించదగ్గ విషయం అన్నారు. 1972 నుండి, భారతదేశంలోని కమ్యూనిస్ట్ విప్లవకారులు జులై 28ని ప్రజా వ్యతిరేక , కార్పొరేట్ అనుకూల పాలక వ్యవస్థ నుండి అణచివేతకు గురైన కార్మికవర్గ విప్లవం , విముక్తి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన సహచరులందరి సంస్మరణ దినంగా దేశవ్యాప్తంగా పాటిస్తున్నారు అన్నారు. మహిళా సంఘం నాయకురాలు గుమ్మడి పాదాలమ్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అందరికీ సమాన న్యాయం, ఇప్పుడు కోసం గుడ్డ కోసం పేద ప్రజల విముక్తి కోసం ఏదో రూపంలో ఉద్యమాలు నడుస్తూనే ఉంటాయని అన్నారు. మనల్ని మనం పరి పాలించుకునే వ్యవస్థలో అందరికీ సమాన హక్కులు, ప్రజాస్వామ్య ఫలాలు అందాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు కందుల వరలక్ష్మి, గిరిజన సంఘం నాయకులు స్వాముల కుశల ,నాగులపల్లి అర్జునుడు, మసిరప రాజారావు, తీగల రాజారావు,గోనాపు సాయి, కందుల క్రాంతి కుమార్, కొంతం రాజు, కోన గంగాధర్, లోవ తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 28:** భక్తులపాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా నాల్గవ ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ చేబ్రోలు రామ్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బారికేడ్లు, క్యూలైన్లలో టెంట్లు నిర్మించారు. పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, చంటి పిల్లలకు పాలు, పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్దాపురం డీఎస్పీ కె. లతాకుమారి పర్యవేక్షణలో సీఐ వై. రవికుమార్, ఎస్ఐ వెలుగుల సురేష్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## మరణించిన పంచాయతీ కార్మికుని కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూలై 28:**అన్నదేవరపేట గ్రామ పంచాయతీ కార్మికుడు బొంతు వెంకటేష్(65) అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి అన్నదేవరపేట గ్రామ కార్యదర్శి వీరన్న మట్టి ఖర్చు నిమిత్తం 15000 వేల అందజేశారు. ఆదివారం తాళ్ళపూడి మండలంలోని గ్రామ పంచాయతీల కార్మికులు, వేగేశ్వరపురం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రక్కిలంక పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ వెంకటేష్ కుటుంబానికి కూరగాయలు, బియ్యం ప్యాకెట్, నిత్యావసర వస్తువులు పంపిణీ, కొంత నగదు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్ళపూడి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముప్పిడి రవికుమార్, కార్యదర్శి కొండే వెంకటేష్, ట్రేజరర్ గెద్దం అరవాలరాజు, నాని, శ్రీను, నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 112వ మన్ కీ బాత్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 28:**సర్దార్ వల్లభాయ్ పటేల్ శక్తి కేంద్రంలో అధ్యక్షులు నరిశే సోమేశ్వరావు ఆధ్వర్యంలో 112 వ మన్ కీ బాత్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సోమేశ్వరావు మాట్లాడుతూ ప్రధాని మనస్సులోని మాట ఈ మన్ కీ బాత్ కార్యక్రమ మనారు. దేశంలో జరిగే అనేక మంచి కార్యక్రమాలు ప్రజలకు మన్ కీ బాత్ ద్వారా తెలియపరుస్తారని చెప్పారు . గత నెల తల్లి కి వందనం కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తి ఒక మొక్క తన తల్లి పేరున నాటాలని పిలుపు నిచ్చారని తెలిపారు. దీంతో 2 లక్షల మొక్కలు నాటారని తెలిపారు. నల్లమల్ల అడవుల్లో నివసించే సంచార జాతుల వారి జీవన విధానాన్ని , ఒరిస్సా మహిళలు డ్వాక్రా గ్రూప్ ల ద్వారా సంబళాపూర్ చీరలు, హిమాచల ప్రదేశ్ , జమ్మూ కాశ్మీర్ సాలువలు దుప్పట్లు , పెద్ద ఎత్తున మార్కెట్ చేస్తున్నారని చెప్పారు. ఆగస్టు 15 హరఘర్ తిరంగా పేరున ప్రతి భారతీయుడు తమ ఇంటిపై, ఆఫీస్ లో జాతీయ జెండా ఉండేలా చేసి ఆ ఫోటో సెల్ఫీ తీసి సోషల్ మీడియా పెట్టి దేశ భక్తి చాటాలని తెలిపారు, డ్రగ్స్ వల్ల యువత చెడు మార్గం పట్టకుండా 1933 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా డ్రగ్ నిర్మూలనకు చర్యలు తీసుకునే విధానాలు తెలుసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర సభ్యులు పుల్లా శ్రీనివాస్, పుల్లా సాయిరాం, జంగం నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రామ కృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



● 160 మందికి వైద్య సేవలు



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్, జూలై 28:**రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిబిరం లో డాక్టర్.వి.సుబ్బారావు, డాక్టర్ దాసరి ఉమ మహేష్, డాక్టర్ ఎస్. సంపత్ కుమార్ పాల్గొని సుమారు 160మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో అవసరం అయిన వారికి 57మందికి రక్తపరీక్షలు, 06 గురికి థైరాయిడ్ పరీక్షలు, , 18మందికి ఫిజియథెరపీ లు, 06గురుకి ఎక్స్ రే లు, చేసినట్లు స్వామీజి తెలిపారు. రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, , వాలంటీర్లు వెంకటలక్ష్మి, సంజయ్ , నాయుడు,రామకృష్ణ, రవితేజ, సిబ్బంది పాల్గొన్నారు .



## డొక్కా సీతమ్మ పేరు ఏర్పాటు పై ఉపాధ్యాయులు హర్షం.



**మండపేట.పెన్ పవర్.జులై 28 :** జగనన్న గోరుముద్ద పేరు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా మార్పు చేయడం పట్ల మండపేట మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు రిమ్మలపూడి సత్యనారాయణ మూర్తి , డి.శ్రీనివాసరావు, అవసరాల మణికంఠ, చిట్టూరి వెంకట శ్రీధర్, ఎమ్. త్రినాథ్ ,బొబ్బా రామయ్య చౌదరి,టి.శ్రీనివాస్, గండి స్వామి ప్రసాద్, జి.సుధాకర్, గొల్లపల్లి రాజు, వాసంశెట్టి శ్రీనివాస్,విశ్రాంత ఉపాధ్యాయులు దేవళ్ళ సత్యనారాయణ మూర్తి గంటి వీర్రాజు ,గెడ శ్రీనివాస్ మండలంలో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఆమె చేసిన సేవ వల్లే శతాబ్ద కాలం గడిచినా ఆనాటి గొప్ప దాతృత్వం వల్లే నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని కొనియాడారు. ఆమె మండపేట లో పుట్టి పెరగడం గర్వం గా వుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో అమలయ్యే పథకానికి ఆ ధన్యజీవి పేరు అమలు చేయడం నూటికి నూరు శాతం సరైన నిర్ణయమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలిపారు.

## డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జమాల్ తనిఖీ




**మోతుగూడెం ,పెన్ పవర్, జూలై 28:**అల్లూరి సీతారామరాజు జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జమాల్ మోతుగూడెం మరియు సుకుమామిడి గ్రామాల మందుల లభ్యత తనిఖీ చేశారు, జ్వరపీడితుల పెరుగుదల నేపథ్యంలో సుకుమామిడి ఆరోగ్య శిబిరం, మోతుగూడెం ఎస్టీ కాలనీ ఇంటింటి సందర్శన, పీహెచ్‌సీ మోతుగూడెంను జమాల్ సందర్శించారు. డ్రైడే కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరాలు, ఓపీ, మందుల లభ్యతను తనిఖీ చేశారు.పీహెచ్‌సీని పరిశీలించి పీహెచ్‌సీ లీకేజీ పరిస్థితిని పరిశీలించి ఓపీ రిజిస్టర్లు, ల్యాబ్ రిజిస్టర్లు, ఫార్మాసిస్ట్ రిజిస్టర్లను పరిశీలించారు. అత్యవసర మందుల లభ్యతను పరిశీలించి, పిహెచ్‌సిలో ప్రసవాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోతుగూడెం డాక్టర్ ప్రజ్ఞ మరియు మోతుగూడెం ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అత్యవసర సమయంలో అధికారుల నిర్లక్ష్యం తగదు



**కూనవరం,పెన్ పవర్,జూలై 28.**గోదావరి వరద బాధితుల్ని ఆదుకోవడంలో అధికారులు విఫలం అయ్యారని వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య అన్నారు.కోడేరు, బొజ్జరాయిగూడెం మధ్యలో వరద నీరు నిలిచి మూడు గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయని అన్నారు.మూడు రోజులగా అత్యవసర పరిస్థితి లో ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి లో ఉన్నారని అన్నారు.కనీసం బోట్ ఏర్పాటు చేయలేదని అన్నారు. ఏర్పాటు చేసిన బోటు చింతూరు కి సంబంధించిన అధికారులు వాడుతున్నారని అన్నారు. వారికి వచ్చే నిత్యావసరాలు తీసుకెళ్లాలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.మూడు రోజులుగా విద్యుత్ లేదని అన్నారు. ఈ విషయమై అనేక మార్లు ఐ టి డి ఎ. ప్రాజెక్ట్ అధికారి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. కనీసం కొవ్వత్తులు ఇవ్వాలేదని అన్నారు.టార్బల్ బరకాలు,ఇవ్వలేదని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి వరద బాధితులకి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్,శారద, నాగమ్మ,సుబ్బమ్మ,లాలమ్మ,, సూర్య కాంతం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిస్ ఒలింపిక్స్ లో భారత్ తొలి పతాకం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూలై 28** :పారిస్ ఒలింపిక్స్ లో మహిళా షూటర్ విభాగంలో పది మీటర్ల ఎర్పిస్టల్ వ్యక్తిగత విభాగంలో ఆదివారం మను బాకర్ కాంస్య పతాకం సాధించటం భారతీయుల గర్వించదగ్గ విషయమని ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ అన్నారు. షూటింగ్ విభాగంలో మెడల్ సాధించిన తొలి మహిళ షూటర్గా మనుభాకర్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. మిగిలిన విభాగాలలో కూడా మన దేశ క్రీడాకారులు సత్త చూపి మరిన్ని పథకాలు తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు .క్రీడాకారులు మను బాకర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## పథకాలు పేర్లు మార్పు అభినందనీయం...



**మండపేట. పెన్ పవర్.జూలై 28** :రాష్ట్రం లో విద్య శాఖ పథకాలకు డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం ల పేర్లతో అమలుచేయడం పట్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మధ్యాన్న భోజనం పథకానికి అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు పెట్టడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.మండపేట లో పుట్టి పెరిగి జన్మ భూమి కి ఖ్యాతి తెచ్చిన ఆమె కు సరైన గుర్తింపు వచ్చిందని ఆయన అన్నారు.గత వైసిపి ప్రభుత్వం పదకాలకు జగన్ పేరు పెట్టుకున్నారనీ విమర్శించారు. వారి సొంతసొమ్మిచ్చినట్లు వ్యవహరించారని ఆరోపించారు.పథకం ఏదైనా జగన్ పేర్లే పెట్టేవారని దుయ్యబట్టారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాలతో రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. విద్యార్థులకు స్కూళ్లల్లో ఇచ్చే మధ్యహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంగా అమలుచేయడం శుభ పరిణామమని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, మనబడి మన భవిష్యత్తు, స్వేచ్ఛకి బాలికారక్ష, అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారాలుగా పేర్లు రాష్ట్ర ప్రతిష్ఠ ను ఇనుమడింప చేస్తాయని కొనియాడారు.

## కార్గిల్ యుద్ధ వీరునికి ఘన సన్మానం.



**అమలాపురం టౌన్,పెన్ పవర్, జూలై 28:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామంలో మేడిశెట్టి భవన నారాయణ అలియాస్ గంగారావు కార్గిల్ యుద్ధ సమయంలో దేశం తరఫున వీరోచితంగా పోరాడినందుకు కార్గిల్ యుద్ధ వీరుల దినోత్సవం సందర్భంగా వీరవల్లిపాలెం గ్రామ యువత, మరియు కాపు ఉద్యోగ సంఘము ఘనంగా సన్మానం చేసినారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధ వీరుడు భవన్ నారాయణ యొక్క ధైర్య సాహసాన్ని కొనియాడారు.దేశ సేవ లో పాల్గొన్నందుకు వీరవల్లిపాలెం గ్రామాలకు గర్వంగా ఉందని, ప్రతి ఒక్క యువత ధైర్య సాహసముతో దేశభక్తితో ఉండాలని కాపు ఉద్యోగ సంఘము తెలిపినారు. ఈ కార్యక్రమంలో నరాల శెట్టి శ్రీనివాస్, ముద్దన సచ్చేంద్ర కుమార ,ముద్రగడ గణేష్ ,గుర్రం రాంబాబు, మేడిశెట్టి గణపతి రామారావు, అడపా వెంకటేశ్వరరావు ,ముద్దన రాజేష్ అడపా బాబు, గొల్ల కోటి తాతాజీ, ముద్దన సురేష్, దామిశెట్టి సుధీర్, దామిశెట్టి శివ ,తదితర యువత పాల్గొన్నారు.

## పిల్లలకు మంచి సంస్కారాన్ని విద్యను అందివ్వాలి



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 28 :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ లో తల్లితండ్రుల దినోత్సవం (పేరెంట్స్ డే)మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదిత్య ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ విజయవంతం చేసి తద్వారా ప్రకృతి పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. తల్లితండ్రులు తమ పిల్లలకు ఆస్తిపాస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ మంచి సంస్కారాన్ని విద్యను అందివ్వాలి అని అన్నారు. తల్లితండ్రుల పట్ల,గురువులపట్ల,పెద్దల యెడల గౌరవభావం భక్తి భావం కలిగి మసలుకోవాలి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అడ్మిషన్స్. డా. ఏ.రామకృష్ణ,డీన్. ప్రో.వి.సత్యనారాయణ,జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శుభాకర్ రెడ్డి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరంపేటలో ప్రభుత్వ వసతిగృహం నిర్మించాలి




**గండేపల్లి, పెన్ పవర్, జూలై 28 :** గండేపల్లి మండలం రామేశ్వరంపేట, సూరంపాలెం గ్రామాల మధ్యలో బాలురు, బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, అలాగే అక్కడ ఉన్న విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి ఇబ్బందులు, సమస్యలు తెలుసుకుని, నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ (వి)రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రధానంగా రామేశ్వరంపేట, సూరంపాలెంలో ఆదిత్య యూనివర్సిటీ, ప్రగతి ఇంజనీరింగ్ కాలేజ్, మొదలగు కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులు సుమారు పదివేల మంది 5 వేల నుండి 8 వేల రూపాయలు (అంటే సంవత్సరానికి సుమారు 70,000 వేలు )అద్దెలు కట్టుకుంటూ బిల్డింగుల్లో ఉంటూ చదువులు సాగిస్తున్నారని ఆయన తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులపై ఇంతభారం పడుతుంది అంటే ప్రభుత్వం ఆలోచించాలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఇలాంటి సమస్యలపై దృష్టి పెట్టలేదని ఆయన అన్నారు. ఇక్కడ విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించినట్లయితే అటు తల్లిదండ్రులకు భారం లేకుండా, ఇటు విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూ అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారు. అటు ప్రైవేటు కాలేజీలు హాస్టల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఆ ఫీజులు కట్టుకోలేక బయటే ఉండిపోతున్నామని విద్యార్థులు తెలిపారు.ఈ విషయంపై భవిష్యత్తులో కార్యచరణ నిర్మిస్తామని ఆయన తెలిపారు. పొత్తులో భాగంగా అధికారం చేపట్టిన జగ్గంపేట శాసనసభ్యులు వారు, అలాగే జనసేన పార్టీ నాయకులు, పెద్దలు స్పందించి దృష్టి పెట్టి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గాలు చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం టిడిపి బూత్ లెవెల్ ఇంచార్జ్ చెల్లె రవి, సురేంద్ర, అభి, కుందబాబు, సంతోష్,ధర్మంద్ర, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో వృక్షాలు ముఖ్య భూమిక పోషిస్తాయి.



**ఏలేశ్వరం, పెన్ పవర్ జూలై 28:** పర్యావరణ పరిరక్షణలో వృక్షాలు ముఖ్య భూమిక పోషిస్తాయని ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు అన్నారు. శంకర్ నేత్రాలయ ప్రముఖ డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పరిధి లింగంపర్తి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి తమ్మయ్య బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆధునీకరణ పనుల్లో భాగంగా పల్లె పట్టణం అనే తేడా లేకుండా చాలా చెట్లు మానవ తప్పిదాల వల్ల కనుమరుగయ్యాయి అన్నారు. ఆ తప్పిదాలను సరిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం బనానా అధ్యక్షుడు అనసూరి నాగేశ్వరరావు పర్యావరణం పరిరక్షణపై చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏలేశ్వరం చుట్టూ ఉండే గ్రామాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు, జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 28:** స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తారు. మండలం లోని జగన్నాధపురం, మారంపల్లి, ఆరుళ్ళ, నందమూరు గ్రామాల్లో ఈ పర్యటన కొనసాగుతుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇల్లు ముంపునకు గురైన బాధితులకు ఎమ్మెల్యే సాయం అందజేస్తారు.

## రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత మర్రిపాక టీం





విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జ్యోతుల నవీన్

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 28 :** జగ్గంపేటలో పది రోజులపాటు నిర్వహించిన స్వర్గీయ సిరపు రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ లో మర్రిపాక టీం విజేతగా నిలిచి మొదటి బహుమతి సాధించింది. వారిపై పోరాడి ఓడిన జగ్గంపేట టీం రన్నర్స్ గా నిలిచింది. ఆదివారం జగ్గంపేట జేవియర్ థియేటర్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. రాజశేఖర్ రెడ్డి తల్లిదండ్రులు పైడియ్య రెడ్డి, లక్ష్మి దంపతులు, భార్య వాణి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. విజేత గా నిలిచిన మర్రిపాక టీంకు మొదటి బహుమతి రూ.22,222, షీల్డ్ ను జేవియర్ గ్రూప్ అధినేత జీను మణి బాబు, రన్నర్స్ గా నిలిచిన జగ్గంపేట జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.15,555, షీల్డ్ దేవరపల్లి మూర్తి అందించగా, మూడవ స్థానంలో నిలిచిన జగ్గంపేట వారియర్స్ టీంకు తృతీయ బహుమతిగా రూ.5,555, షీల్డ్ వెలిశెట్టి బుజ్జి అందించారు. నాలుగో స్థానంలో నిలిచిన జడ్.రాగంపేట టీంకు బాలాజీ రెస్టారెంట్, లాడ్జ్ అధినేత సిరపు బాలాజీ రెడ్డి షీల్డ్ ప్రధానం చేయగా వారికి రూ.3,333 బహుమతిగా కర్రి రామచంద్ర రెడ్డి అందించారు. అలాగే ఫైనల్ లో విజేతగా నిలిచి మొదటి బహుమతి సాధించిన మర్రిపాక టీం, విన్నర్స్ కి ప్రముఖ పారిశ్రామికవేత్త కర్రి రామచంద్రారెడ్డి జెర్సీలు బహుకరించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి మేమంతా ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. ఆయన దూరమై ఐదు సంవత్సరాలు దాటిన ఈరోజుకి గుర్తుపెట్టుకుని ఎంత మంచి కార్యక్రమాలు చేస్తున్నారంటే అది వారి మిత్రబృందం వల్లే సాధ్యమన్నారు. ఈరోజు బంధువులు, కుటుంబాలు ఎన్ని ఉన్నా మిత్ర బృందం ఉన్నవాడు గొప్పవాడని అటువంటి మిత్రబృందం సంపాదించుకున్న వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అన్నారు. తొందరలోనే జగ్గంపేటలో రాజశేఖర్ రెడ్డి పేరు మీద వ్యాయామశాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అడబాల వెంకటేశ్వరరావు, కోర్పు సాయితేజ, పాండ్రంగి రాంబాబు, కొత్త కొండబాబు, నీలం శ్రీను, వేములకొండ జోగారావు, రాయిసాయి, బోండా రాజేష్, పిలా మహేష్, కోడూరి రమేష్, నేదూరి గణేష్, నాగిరెడ్డి అనిల్, రాజశేఖర్ రెడ్డి మిత్ర బృందం పాల్గొన్నారు.

## వైభవంగా వార్షికోత్సవం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 28:** రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 44వ వార్షికోత్సవం స్థానిక శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో వైభవంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ అధ్యక్షత వహించారు. గౌరవాధ్య క్షుడు కలిసి పూడి మృత్యుంజయరావు కళావేదికను ప్రారంభిం చారు. పూర్వాధ్యక్షురాలు, అంతర్జాతీయ మహిళా శిల్పి దేవికా రాణి వుడయార్ నటరాజ పూజ చేశారు. ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, ఉపాధ్యక్షుడు మాసా బాబురావు సభను నిర్వహించారు. డాక్టర్ నార్ని భవాజి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తమ ఆసుపత్రిలో పేద కళాకారులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని వెల్లడించారు. శ్రీశ్రీ అంతర్జాతీయ కళావేదిక కార్యదర్శి కొల్లి రమావతి మాట్లాడుతూ 44 సంవత్సరాలుగా సంఘం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయం అని అన్నారు. బిజెపి నాయకులు కర్రి ప్రభాకర బాలాజీ మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం సంఘం పేద కళాకారులను ఆదుకుందని ప్రశంసించారు. ఉపాధ్యక్షుడు ఏలూరి జగదీశ్, కోశాధికారి తగరంపూడి మురళీకృష్ణ , కార్యదర్శి యడవల్లి శివకుమార్ కూచి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

ముత్యాల రాంబాబు భగవద్గీత పారాయణ చేశారు. వీర్నాల కుమార్ బృందం జానపద గేయాలు పాడారు. మృత్యుంజయరావు బృందం వీరాభిమన్యు బుర్రకథ గానం చేశారు. షేక్ ఫాతిమా శిశు బృందం భక్తి గీతాలు పాడారు. గౌరవాధ్యక్షురాలు కవురు శారద అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. కోపల్లె శ్రీనివాస్, సూరంపూడి వెంకటరమణ, ఎంవి రమణ బృందం' దేవనర్తకి ' నాటక దృశ్యాలు ప్రదర్శించారు. అజయ్ ఆర్కెస్ట్రా సినీ సంగీత విభావరి నిర్వహించింది. పలువురు గాయనీ గాయకులు పాత చిత్రాల్లోని పాటలను మధురంగా పాడారు.

## ఆగస్టు 2 నుంచి డీఎస్సీ ఉచిత కోచింగ్



ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 28:** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపం వద్ద జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభించేందుకు అక్కడ మౌలిక వసతులు కల్పించడానికి ఆదివారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ఉచిత కోచింగ్ కు జగ్గంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన 432 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరందరికీ ఆదిత్య, గోదావరి, గైట్ వంటి ఇన్స్టిట్యూట్లతో పోటీ పడేవిధంగా బెస్ట్ ఫ్యాకల్టీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా కోచింగ్ తీసుకునే వారందరికీ ఉచిత భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు నూటికి 70 మంది అయినా టీచర్ పోస్టులు సాధించాలనే ఆకాంక్షతో ఈ కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఆగస్టు 2వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ కోచింగ్ సెంటర్ ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, ముసిరెడ్డి నాగేశ్వరరావు, రాయి సాయి, నేదురు గణేష్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, నండ్ల చిరంజీవి, హరి గోపాల్, మారుతి, పిటి ప్రసాద్, పుర్రె సూరన్న, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న జమాల్ ఖాన్ పబ్లిక్ ప్రొటెక్షన్ ఫోర్స్





**చింతూరు, పెన్ పవర్, జూలై 28:** చింతూరు, వీఆర్పురం, కూనవరం, ఎటపాక మండలాల్లో ని గోదావరి వరదల కారణంగా ముంపు ప్రాంతాల్లో జమల్కాన్ పర్యటించి , వరద బాధితులకు తార్పాల్ పట్టాలు, నిత్యవసర వస్తువులు అందిస్తున్నారు. అంతేగాక జే కే పబ్లిక్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటుచేసి ముంపు ప్రాంతాలలోని వరద బాధితులను తమ ఫోర్స్ సహకారంతో ట్రాక్టర్ ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. జమాల్ ఖాన్ చేస్తున్న సేవలను, అధికారులే కాక, ప్రజలు కొనియాడుతున్నారు. ఇంకా మరిన్ని సేవలు వరద బాధితులకు అందిస్తానని అయన తెలిపారు. ఆపద సమయంలో ఆదుకుంటున్న జమల్కాన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్న వరద బాధితులు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన :చింత శ్యామ్



**రావులపాలెం పెన్ పవర్ జూలై 28:** రావులపాలెం పరిసర ప్రాంతాలలోని మురికివాడలలో అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై ప్రముఖ మనస్తత్వ వేత్త శ్యామ్ జాదుగర్ అవగాహన కల్పించి చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో చిన్నారులకు శిక్షణ ఇచ్చారు . అనంతరం సామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ అధినేత లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ సమకూర్చిన ఉచిత హోమియో మందులను పంపిణీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి







**గండేపల్లి, పెన్ పవర్, జూలై 28 :** గండేపల్లి మండలం మురారి గ్రామ శివారు జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. భీమవరంకు చెందిన తల్లి కుమారులైన నంగలం దుర్గ, నంగలం రాజు, నంగలం యేసు, నగలం అఖిల్ ద్విచక్ర వాహనం పల్సర్ పై నర్సీపట్నం నుంచి తమ సొంత గ్రామమైన భీమవరం మండలం తాడేరు గ్రామం వెళ్తుండగా ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో గండేపల్లి మండలం మురారి గ్రామ శివారునకు వచ్చేసరికి ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడం తో వెనుక నుంచి వచ్చిన వాహనం వీరిపై నుంచి వెళ్ళిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం లో రాజు (18), ఏసు (18) అఖిల్ (10) అక్కడికి అక్కడే మృతి చెందగా తల్లి దుర్గను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వీరు పనులు నిమిత్తం నరిపట్నం వెళ్లి తిరిగి తమ స్వగ్రామం వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు, పూర్తి సమాచారం కోసం సీసీ కెమెరా ఫుటేజ్ సేకరిస్తున్నట్లు సీఐ లక్ష్మణరావు, ఎసై రామకృష్ణ లు తెలిపారు. దీనిపై జగ్గంపేట సిఐ లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భాష్యం స్కూల్లో ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 28:** స్థానిక రావులమ్మ తల్లి గుడి వద్ద గుంటూరు వారిచే నడపబడుతున్న భాష్యం స్కూల్ నందు ఆదివారం తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాద పూజ చేశారు. తొలుత స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఛామ్స్ ప్రిన్సిపాల్ వాణి జ్యోతి ప్రజ్వలన చేసారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల యొక్క ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన పలు ఆటల పోటీల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. దీనిలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వాణి చేతుల మీదుగా మొక్కలను అందించడం జరిగింది.



# కుల సంఘాలకు రాజకీయాలు ఆపాదించకుండా చూడాలి...







కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం సన్మాన సభలో నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జులై 28.** కులం సంక్షేమం కోసం శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసుకున్న సంఘాలకు రాజకీయాలు ఆపాదింపబడకుండా చూడాల్సిన బాధ్యత సంఘాల నిర్వాహకులపై ఉందని అప్పుడే ఆ సంఘాలకు సార్ధకత ఏర్పడుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం అనపర్తి మండలం దుప్పలపూడి ఆర్ వి ఆర్ కన్వెన్షన్ హాల్లో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు జరిగిన సన్మానంలో ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అనపర్తి ప్రాంతం శతాబ్దాల క్రితం కూడా అభివృద్ధి చెందిన ప్రాంతమైన అని అన పోతా రెడ్డి కి చెందిన చరిత్ర సైతం చెబుతున్నాయి అన్నారు. తరువాతి కాలంలో గొల్లల మామిడాడ ప్రాంతానికి చెందిన కొవ్వూరి బసివి రెడ్డి గారి నుంచి మన ముందు తరంలో రాజకీయంగా సేవలందించిన నల్లమిల్లి మూలారెడ్డి, దాదాపు నాలుగు దశాబ్దాలుగా వైద్య సేవ అందిస్తున్న కంటి డాక్టర్ సత్యనారాయణ రెడ్డి ఈ ప్రాంతానికి ఎంతో ఖ్యాతిని ఆర్జించి పెట్టారన్నారు. ప్రస్తుత కాలంలో కొంతమంది కుల సంఘాల మాటున రాజకీయాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని అటువంటి వారిని నియంత్రిస్తే కానీ సంఘాలు తమ లక్ష్యాన్ని చేరుకోలేవు అన్నారు. కర్రి త్రినాధ్ రెడ్డి అధ్యక్షతన నడుస్తున్న కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు హర్షించదగినవని బీరు నిర్వహించే కార్యక్రమాల్లో ఆధ్యాత్మికతను కూడా జోడించి మన ప్రాంతాన్ని ధార్మికంగా ముందుకు తీసుకువెళ్లాలని ఆలోచన చేసే నాకు అండదండలుగా ఉండాలన్నారు. మామిడాడ లోని సూర్యనారాయణ మూర్తి ఆలయం కోదండరామ స్వామి ఆలయాలు ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు దానికి అవసరమైన ప్రభుత్వ వారమైన ప్రోత్సాహానికి తాను ముందు ఉంటానని ఈ ప్రాంతాన్ని ఒక ధార్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే తన ఆశయమన్నారు. కుల సంఘాలు మత సంఘాల పేరుతో కొందరు చేసే రాజకీయాల వలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వీటితో రాజకీయాలు కలకాలం సాగవన్న విషయాన్ని ఆ ప్రబుద్ధులు గుర్తుంచుకోవాలన్నారు. కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నన్ను సన్మానించడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. సంఘ నిర్మాణానికి అభివృద్ధికి తన వంతు కృషి చేయడానికి ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు అనపర్తి మాజీ ఎంపీపీ కర్రి శేషారత్నం, కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, గౌరవ అతిథిగా విచ్చేసిన ఆళ్లగడ్డ కు చెందిన చింతకుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెడ్డిల సంక్షేమ సంఘం ఏర్పడి రెడ్డి కులస్తులకు సహాయపడుతున్న కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘాన్ని అభినందించారు. అంతకుముందు కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ రెడ్డి సంఘము ఏర్పాటు, అవసరం, నిర్వహణ వంటి విషయాలను ఎమ్మెల్యే సమక్షంలో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని పూలమాలలు, దుశ్శాలువాలతో పూల కిరీటాలతో భారీ గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయనను కీర్తిస్తూ సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి రెడ్డి సంక్షేమ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తో పాటు అనపర్తి ప్రాంతంలోని రామకృష్ణారెడ్డి అభిమానులు శ్రేయోభిలాషులు మహిళా సంఘాలు రామకృష్ణారెడ్డిని సత్కరించిన వారిలో ఉన్నారు.

# బడుగువానిలంకకు పొంచి ఉన్న వరద ముప్పు

- ఇప్పటికే గ్రామాన్ని చుట్టుముట్టిన గోదారమ్మ.
- ఆరు పడవలు సిద్ధం.
- చెముడులంకలో పునరావాస కేంద్రం.





**ఆలమూరు,పెన్ పవర్, జూలై 28:**వరద గోదారమ్మ పోటెత్తడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి వరద ముప్పు పొంచి ఉంది. ఆదివారం సాయంత్రానికి ఆ గ్రామం చుట్టూ వరద నీరు చేరింది. అనేక పల్లపు ప్రాంతాల్లో వందలాది ఎకరాల పంటలు ముంపుకు గురయ్యాయి. అయితే ఈ వరద నీరు మరింత పెరిగితే ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోతాయి. ఎగువ ప్రాంతంలో వరదనీటి ఉధృతి తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతానికి ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.అయితే ముందస్తు జాగ్రత్తలలో భాగంగా పూర్తి గోదావరి నది మధ్యలో ఉండే ఆ బడుగువానిలంక గ్రామానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే రోడ్లు మునిగిపోయి రాకపోకలు నిలిచిపోతాయి. అందుకే ఆరు మరబోట్లను సిద్ధం చేశారు. అలాగే 50 లైఫ్ జాకెట్లు, బియ్యం, మంచినీళ్ల ప్యాకెట్లు,నిత్యావసర సరకులను ఏర్పాటు చేస్తున్నారు. మరింత వరద నీరు చేరితే ఆ ఊరిలో ఉండే 1,114 కుటుంబాలకు చెందిన సుమారు 3,600 మంది ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నారు.రోడ్డుపైకి నీరు అధికంగా చేరుతున్నందున రోడ్డుకు ఇరువైపులా కర్రలు, తాళ్లు కట్టి ప్రమాద హెచ్చరిక ఎర్ర జెండాలు ఏర్పాటు చేసారు. అలాగే ఆ గ్రామంలో వారికి పునరావాస కేంద్రంగా చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపాన్ని కేటాయించారు. ఇదిలా ఉండగా గత వారం రోజులుగా గ్రామంలో చొప్పెల్ల పిహెసి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.

వరద ప్రమాద హెచ్చరికల అధికారులు సూచనల ప్రకారం ఇక్కడ పునరావాస ఏర్పాట్లు చేపడుతామని ఆలమూరు తాసిల్దార్ డి.వి.ఎన్ అనిల్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన గ్రామంలోని ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ గోదావరి పరిహార ప్రాంతాలకు రానీయకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, అడబాల శ్రీనివాసు రెవెన్యూ ఉద్యోగులు ఉన్నారు.

# వరద బాధితులకు ముమ్మరంగా సహాయక చర్యలు

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం/ చింతూరు, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ జులై 28 :** వరద బాధితులకు ఎక్కడికి అక్కడ వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సాయంకాలం చింతూరు ఐటీడీఏ సమావేశపు హాల్లో వరద బాధితులకు సహాయక కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ చింతూరు డివిజన్లోని నాలుగు మండలాల్లో వరద సహాయక చర్యలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసే విధంగా వి ఆర్ పురం మండలానికి రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్,కూనవరం మండలానికి వరదల ప్రత్యేక అధికారిగా సూరజ్ గానోరే, ఎటపాక మండలానికి జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్, చింతూరు మండలానికి నాతోపాటు చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్యను అదేవిధంగా నాలుగు మండలాలకు నలుగురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను వరద బాధితుల సహాయక కార్యక్రమాలు కోసం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఫస్ట్ వార్నింగ్ వచ్చిన వెంటనే రాష్ట్రస్థాయి అధికారులకు వెంట వెంటనే తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నాలుగు మండలాల్లో 191 గ్రామాలు వరదలకు గురి కావడం జరిగిందని ఆయన తెలిపారు అదేవిధంగా ఎక్కువగా వీ ఆర్ పురం, కూనవరం మండలాలు వరదలకు గురవడం జరిగిందని అదేవిధంగా చింతూరు. ఎటపాక మండలాల్లో కొన్ని గ్రామాలు ఎక్కువగా వరద ముంపునకు గురి కావడం జరిగిందని ఆయన తెలిపారు. నాలుగు మండలాల్లో 35746 కుటుంబాలు వరదలకు గురి కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కుటుంబాలలో కొంతమంది పెండ్లి అయిన వారు అదేవిధంగా కుటుంబం నుండి వేరే కాపురం ఉంటున్నవారు 2487 మంది కొత్త రేషన్ కార్డులకు తెలియజేయడం జరిగిందని అటువంటి వారికి కూడా వరద సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.వరద సహాయక చర్యలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయుటకు సమస్యలు తెలుసుకునుటకు ఆయా గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితులకు ఎక్కడికి అక్కడ బియ్యం సరఫరా చేయుటకు రెండు నెలలకు ముందే ఆయా మండలాలకు చేర్చడం జరిగిందని తెలిపారు. ఈ నాలుగు మండలాల్లో 49 పునరావాస కేంద్రాలు వరద బాధితుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సుమారు రెండు లక్షల వాటర్ ప్యాకెట్లు వరద బాధితులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. 79 మంది పారిశుధ్య కార్మికులు ప్రస్తుతం నాలుగు మండలాల్లో పనులు చేయుచున్నారని ఆయన తెలిపారు. చిన్నపిల్లల కోసం ఐదువేల లీటర్ల పాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 4800 టార్పాళ్ళు ప్రస్తుతం ప్రయారిటీ ప్రకారం వరద బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. నాలుగు మండలాల్లో 18 బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందని కొన్ని ప్రాంతాలలో బోర్లకు నీరు అందడం లేదని ఆయన తెలిపారు. వరద బాధితులకు పామాయిల్.పాలు,టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు తదితరవి వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వరద బాధితులు బురద నీరు త్రాగకుండా 38 వేల క్లోరిన్ టాబ్లెట్లు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అదేవిధంగా మరో 36 వేల క్లోరిన్ టాబ్లెట్లు వరద బాధితులకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వరద బాధితులు 16,500 మంది వైద్య పరీక్షల కోసం అవుట్ పేషెంట్లుగా ఉన్నారని ఆయన తెలిపారు. నాలుగు మండలాల్లో 763 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాలుగు మండలాల్లో 356 మంది గర్భిణీ స్త్రీలను గుర్తించి ఆసుపత్రులలో జాయిన్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రోడ్లు బంద్ అయి బయటకు రాని వరద బాధితులకు వరద సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. నాలుగు మండలాల్లో 3900 మంది ఓపెన్ స్థలాలలో ముంపు బాధితులు ఉన్నారని ఆయన తెలిపారు ఇటువంటి వారికి టార్ పాల్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 25 సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 26 జనరేటర్లు, 300 ఫ్లాడ్ లైట్లు ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందే ఆయన తెలిపారు. 59 వివిధ సమస్యలపై ఫిర్యాదులు రావడం జరిగిందని సమస్యలు పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. 194 అంగన్వాడి కేంద్రాలలో బాల బాలికలకు పౌష్టికాహారం లోపల లేకుండా ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా వరద బాధితులకు కొన్ని టార్పాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సత్యసాయి సంస్థ ద్వారా 4 వేల దోమతెరలు ఏర్పాటు చేయాలని కోరగా ముందుగా వెయ్యి దోమతెరలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నుండి ఐదు కోట్లు మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా గతము వరద బాధితులకు 2000 రూపాయలు ఇవ్వడం జరిగిందని ఈ సంవత్సరం 2000 నుండి 3000 రూపాయలకు పెంచడం జరిగిందని వరదలు తగ్గిన వెంటనే బాధితులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు వరద సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ సరళ వందనమును నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితులకు ఏమైనా సమస్యలు ఉన్న ఎడల సంబంధిత మండల లోని కంట్రోల్ రూమ్ కు కమిటీల ద్వారా తెలియపరచవచ్చని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ సరళ వందనం,చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు



# పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సేవలు అభినందనీయం: మంత్రి నిమ్మల

## మరెన్నో సేవా కార్యక్రమాలతో మంచి గుర్తింపు

## రాష్ట్రంలో మెజారిటీ లో రెండవ స్థానం మూడోసారి గెలుపునకు రుణపడి ఉంటా




**పోడూరు, పెన్ పవర్, జులై -28:** పాలకొల్లు చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారి సేవలు అభినందనీయమని మరెన్నో సేవలను అందించి మంచి గుర్తింపు పొందాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

ఆదివారం పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారి ఆధ్వర్యంలో కారుమూరి వెంకటరత్న నరసింహారావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. , ముఖ్య అతిథిగా ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడారు. నియోజక వర్గ ప్రజలతో పాటు వ్యాపార,వాణిజ్య రంగాలు తన గెలుపు కోసం ఎంతో కృషి చేశారని పూర్వ జన్మ సుకృతం అన్నారు. వాణిజ్య రంగానికి, వ్యాపార రంగానికి పాలకొల్లుకు పెట్టిందిపేరన్నారు. మంచి పౌరులుగా బాధ్యతగల వ్యక్తులుగా వ్యాపారంగాల్లో మంచి పేరు తెచ్చుకుని ఆదర్శంగా నిలిచారన్నారు.చాంబర్ ఆఫ్ కామర్స్ వారు ఇచ్చిన వినత పత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా చెయ్యవలసిన పనులు శక్తివంచన లేకుండా చేస్తానని తెలిపారు.చాంబర్ ఆఫ్ కామర్స్ అంటే నాకు అభిమానం అని, నిరుపేదలకు, మధ్యతరగతి వారికి సేవాభావంతో విద్యను అందించి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చి కాలేజీకి స్కిల్ డెవలప్మెంటు సెంటరు మంజూరు చేయించి,యువతకు చక్కని అవకాశం కలిపిస్తానని తెలిపారు.రాష్ట్రంలో మెజార్టీలో రెండవ స్థానం ఇచ్చి, మూడవసారి గెలుపుకు నియోజక వర్గ ప్రజలకు, అన్ని వర్గాలవారికి జీవితాంతం ఋణపడి ఉంటానని తెలిపారు. పాలకొల్లు పట్టణ, చుట్టుప్రక్కల గ్రామాలకు సిసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసు శాఖ రూ 30 లక్షలు అవుతుందని అంచనా వెయ్యగా,10 లక్షలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇచ్చుటకు ముందుకు వచ్చుట మంచి శుభ పరిణామం అన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాలు దొంగతనాలు, అరాచక సంఘటనలు జరగకుండా, పట్టణాన్ని శాంతిభద్రతలు నిలయంగా తీర్చిదిద్దుకోవచ్చునని మంత్రి తెలిపారు. పట్టణంలో డ్రైనేజీలు, రహదారులు, రైల్వే అండర్ ట్రైనల్ బ్రిడ్జి, వంద పడకల ప్రభుత్వ హాస్పిటల్, డయాలిసిస్ సెంటరు,మిగిలి ఉన్న ప్రభుత్వ భవనాలను, తదితర పనులు పూర్తి చెయ్యుటకు కృషి చేస్తానన్నారు. కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన పాలకొల్లు కళాక్షేత్రం పూర్తి చేసి, కళాకారులకు అంకితం చేస్తామని మంత్రి తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలేచేలా అందరం కలిసికట్టుగా పని చేద్దామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఆగస్టు 15 నుండి ప్రారంభం అవుతున్న అన్నా క్యాంటిన్లకు చాంబర్స్ ఆఫ్ కామర్స్ వారు ఒక లక్ష రూపాయలు చెక్కును మంత్రి రామానాయుడు అందజేశారు. మంత్రి నిమ్మల రామానాయుడును ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కారుమూరి వెంకట రత్న నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కనుమూరి వెంకట సీతారామరాజు, కోశాధికారి మామిడి వెంకటేశ్వర రావు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ ఇనుకొండ రంగారావు,వ్యాఖ్యాతలు రేపాక ప్రవీణ్ భాను, కొమ్ముల మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు డి.వేంకటేశ్వర రావు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులను కాపాడిన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు

మానవత్వం చాటుకున్న మంత్రి



**పోడూరు, పెన్ పవర్, జులై -28:**పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం కనకాయలంక, మర్రిలంక వరద ముంపులో చిక్కుకున్న నూట యాభైకుపైగా పశువులను ఆదివారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రక్షించి మానవత్వాన్ని చాటుకున్నారు. లంక గ్రామాల పర్యటనలో పడవపై ప్రయాణించి స్వయంగా అక్కడికి వెళ్లి పశువులను మర పడవల ద్వారా రైతులతో కలిసి ఒడ్డుకు చేర్చారు. వరదలో చిక్కుకున్న పశువులను రక్షించమని రైతులు కోరగా స్పందించారు.గోదావరి వరద ముంపు గ్రామాలైన కనకాయలంక, పెదలంక గ్రామాల్లోఅధికారులు, కూటమి నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. గోదావరి వరద ముంపు కనకాయలంక, పెదలంక గ్రామాల్లో బాధితులను పరామర్శించి ప్రభుత్వ సాయంగా 25 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులను మంత్రి రామానాయుడు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు వరద బాధితులకు చిన్నపాటి ఇబ్బంది తలెత్తుకుండా ఉండేలా చూడాలని ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా

గోదావరి వరద నీరు తగ్గి సాధారణ పరిస్థితిలు వచ్చేవరకు అధికారులంతా క్షేత్రస్థాయిలోనే పనిచేయాలని చెప్పామన్నారు. ప్రభుత్వ సాయం బాధితులకి నేరుగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మర్రి లంకలో వరద ముంపులో 150 పశువులు చిక్కుకోగా రక్షించి ఒడ్డుకు చేర్చమని ఇది మానవత్వం ఉన్న ప్రభుత్వమని మంత్రి రామానాయుడు చెప్పారు. వరద ముంపు గ్రామాల్లో వైద్య శిబిరాలతో పాటు గర్భిణీలను, దీర్ఘకాలిక రోగులను దగ్గర్లో ఉన్న ఆసుపత్రుల్లోకి చేర్చుతున్నా మన్నారు. గోదావరి పడవల్లో పరిమితకు మించి ప్రజల రాకపోకలు జరగకుండా పోలీసు నిఘా ఉందన్నారు . వరద బాధితులకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి రామానాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో బొప్పన హరి కిషోర్, బోనం నాని, ముచ్చర్ల శ్రీనివాసు, అరిమిల్లి రామ శ్రీనివాసు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, ముసుకుడి శ్యాంబాబు, పులి శ్రీరామ్ మూర్తి, కదలి సత్యనారాయణ, తాళ్ల నాగరాజు, నిమ్మల శ్రీనివాస్, కదల గోపాలరావు, చిట్టూరి ఆంజనేయులు, మాతా రత్నం రాజు మరియు మండల వరద సహాయక ప్రత్యేక అధికారి బి.వెంకట రమణ, తహాశీల్దారు సి.హెచ్.విజయశ్రీ, యంపిడివో పి.శ్రీనివాస రావు, మండల వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మండల వివిధ పార్టీల నాయకులు, రైతు నాయకులు, రైతులు, భాదితులు, తదితరులు హాజరయ్యారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com